❖ నిద్రపోయి కనేది మాత్రమే కాదు **కల**.

నిద్ర లేచాక కనేది కూడా **కలే**.

ఆ కలకు కొనసాగింపే ఈ కల.

**ఈ కలల పరంపరే జన్మ పరంపర.**

❖ కల కొనసాగుతున్నప్పటికీ –

' **ఇది కల** ' అన్న జ్ఞప్తియే " **మెలకువ** ".

ప్రపంచం కొనసాగుతున్నప్పటికీ –

' ఈ ప్రపంచం **మాయ** ' అన్న జ్ఞప్తియే " **జ్ఞానము** ".

❖ 'కలలో మెలకువ'గా ఉన్నాము **ఇప్పుడు**.

'మెలకువలో కల'గా ఉండాలి **ఎప్పుడు**.

❖ మెలకువలో **'సమాధానం'** ఉండదు.,

నిద్రలో 'ప్రశ్న' ఉండదు.

**సమాధిలో రెండు ఉండవు.**